News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :61 | ఖమ్మం | గురువారం, ఏప్రిల్ 18, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# 3 నెలల్లో బీఆర్ఎస్ పునాదులు కూలుస్తం...

సీకే న్యూస్ హైదరాబాద్ : సంగారెడ్డిలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్ట్రాంగ్‌కౌంటర్‌ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీని టచ్ చేస్తే మూడునెలల్లో బీఆర్ఎస్ పునాదులు కూలుస్తామని వార్నింగ్ఇచ్చారు.నల్లగొండలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 'కేసీఆర్‌నిన్ను.. నీ పార్టీ 3 నెలల్లో రాజకీయంగా బొందపెడ్తం. ఒకసారి మమ్మల్ని టచ్‌చేసి చూడు. మాపార్టీ వీర సైనికులే నీ బీఆర్ఎస్‌పార్టీని పునాదులు లేకుండా చేస్తరు. గుర్తుపెట్టుకో బిడ్డా. గత కొద్దిరోజులుగా నీ కొడుకు కేటీఆర్‌ఇలాంటి మాటలే

వివరాలు 2లో..





# వైభవంగా భద్రాద్రి రాములోరి కళ్యాణం

**భద్రాచలంలో అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం, పట్టువస్త్రాలు సమర్పించిన సీఎస్**

**బాలరాముడికి సూర్యతిలకం.. అద్భుత దృశ్యాన్ని కనులారా వీక్షించిన భక్తులు**

స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎస్

రాములవారి కల్యాణంలో పాల్గొన్న మంత్రులు భట్టివిక్రమార్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఒంటిమిట్టలో 22న సీతారాముల కల్యాణం


సీకే న్యూస్ హైదరాబాద్ : భద్రాచలంలోని మిథిలా స్టేడియంలో వైభవంగా సీతారా ముల కల్యాణం జరుగుతోంది. ప్రభుత్వం తరఫు న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి... స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. తెలుగు రాష్ట్రాల నుంచి కల్యాణం చూసేందుకు ఎత్తున భక్తులు భారీగా తరలి వచ్చారు. కల్యాణ మహోత్సవంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం గం.12.30 వరకు స్వామివారి కల్యాణ క్రతువు ఉంటుంది.

**ఒంటిమిట్టలో 22న సీతారాముల కల్యాణం**



ఆంధ్రప్రదేశ్‌లోని ఒంటిమిట్టలో కోదండరాముడి వార్షిక మహోత్సవాలు నేటి నుంచి 26వ తేదీ వరకు

వివరాలు 2లో..



# బీఆర్ఎస్ పాలనలో నా ఫోన్ కూడా ట్యాప్ అయ్యింది



సీకే న్యూస్ హైదరాబాద్ : రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ అంశంపై మాజీ గవర్నర్ తమిళసై సౌందరరాజన్ స్పందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తన ఫోన్ కూడా ట్యాపింగ్ కు గురైందని ఆరోపించారు. 'దీనిపై 2022 నవంబర్?లోనే నేను స్పందించా. రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నానంటూ గత ప్రభుత్వం నా ప్రకటనలను తోసిపుచ్చింది. గతంలో నేను చెప్పిందే ఇప్పుడు నిజమవుతోంది' అని తమిళిసై ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలకు నేడు నోటిఫికేషన్



- దేశంలో ఈసారి 7 విడతల్లో సార్వత్రిక ఎన్నికలు
- మే 13న ఏపీ, తెలంగాణల్లో ఎన్నికలు
- ఏప్రిల్ 18న నోటిఫికేషన్... ఈ నెల 25 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఈ నెల 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం

వివరాలు 2లో..

# రావణుడి ప్రతిరూపం అయిన చంద్రబాబు నోటి వెంట ఇలాంటి అబద్ధాలు కాక ఇంకేం వస్తాయి?

- జగన్ పాలనలో దేవాలయాలపై దాడులు జరిగాయన్న చంద్రబాబు
- నువ్వు కూల్చిన ఎన్నో ఆలయాలను జగన్ పునర్ నిర్మించారన్న రోజా
- నీలాంటి రాక్షసులు చెప్పేదే చరిత్ర కాదు అంటూ ఫైర్
- రామరాజ్యాన్ని పోలిన జగనన్న పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని వెల్లడి

వివరాలు 2లో..



# కోడికత్తి డ్రామాకి ఓ దళితుడ్ని బలి చేశారు... ఇప్పుడు మరో బీసీని బలి చేస్తున్నారు

- సీఎం జగన్ పై విజయవాడలో రాయితో దాడి
- పోలీసుల అదుపులో వడ్డెర కులానికి చెందిన మైనర్ బాలురు?
- బీసీలంటే అంత చులకనగా ఉందా అంటూ పట్టాభి ఫైర్
- పర్యవసానాలు అనుభవిస్తారంటూ హెచ్చరిక

వివరాలు 2లో..



# రాబోయే 20ఏళ్లు రాహుల్ గాంధీనే ప్రధాని



సీకే న్యూస్ హైదరాబాద్ : బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలంటే ప్రధాని మోదీ భయపడు తున్నారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఈవీఎంలపై విపక్షాలతోపాటు.. ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోలింగ్ కు బ్యాలెట్ పేపర్లు ఉపయోగిస్తున్నారని చెప్పారు. కేరళలోని వయనాడ్ లో ఎన్నిప్రచారంలో పాల్గొన్నారు రేవంత్. గత పదేళ్లుగా వారణాసి ఎంపీ దేశానికి ప్రధానిగా ఉన్నారన్నారు. రాబోయే 20ఏళ్లు వయనాడ్ ఎంపీయే ప్రధానిగా ఉంటారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. అవినీతికి ప్రధాని నరేంద్ర మోదీ చాంపియన్ అని ఆరోపించారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ఎలక్టోరల్ బాండ్స్ పారదర్శకత

వివరాలు 2లో..

# వైభవంగా భద్రాద్రి రాములోరి కల్యాణం

- మొదటి పేజి తరువాయి

జరగనున్నాయి. ఉదయం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. 22వ తేదీన రాత్రి సీతారాముల కల్యాణ మహోత్సవం జరుగుతుంది. రాములవారి కల్యాణం లక్షమంది వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. ఒంటిమిట్టలో 23న రథోత్సవం నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఒంటిమి ట్టలో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. శ్రీరామ నవమి రోజు అయోధ్య రామ మందిరంలో అపురూప దృశ్యం ఆవిష్కృ తమైంది. గర్భగుడిలోని బాలరాముడి నుదుటన సూర్య కిరణాలు తిలకంగా ప్రసరించాయి. మధ్యాహ్నం 12: 16 గంటల సమయంలో 58 మిల్లీమీటర్ల పరిమాణంతో సూర్య కిరణాలు బాలక్ రాముడి నుదుటిని తాకాయి. కొన్ని నిమిషాల పాటు ఈ తిలకం కనువిందు చేసింది. ఆ సమయంలో ఆలయ అధికారులు బాల రాముడికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ అద్భుత దృశ్యాన్ని భక్తులు కనులారా వీక్షించి తన్మయత్వం పొందారు.కాగా, ఏటా శ్రీరామనవమి రోజున రాముడి విగ్రహం నుదుటన సూర్య కిరణాలు ప్రసరించేలా అధికారులు ఆలయ నిర్మాణంలో ప్రత్యేక వ్యవస్థను రూపొందించారు. ఆలయం మూడో అంస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్య కిరణాలు పడేలా ఏర్పాట్లు చేశారు. ఇందు కోసం పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఓ పరికరాన్ని ఏర్పాటు చేశారు.

అక్కడి నుంచి పైపులోపలికి కాంతి ప్రసరించి తిలకంగా కనిపిస్తుంది. మూడున్నర నిమిషాల పాటు కనిపించే ఈ సూర్యకిరణాల తిలకం 58 మిల్లీ మీటర్ల పరిమాణంతో ఉంటుంది. ఇందులో రెండు నిమిషాలు పూర్తి స్థాయిలో తిలకంగా కనిపిస్తుంది.

# 3 నెలల్లో బీఆర్ఎస్ పునాదులు కూలుస్తం...

- మొదటి పేజి తరువాయి

మాట్లాడుతుంటే బచ్చాగాడు.. రాజకీయాలు తెలీయవు పోనీలే అని ఊరుకుంటున్నం. ఇప్పుడు నువ్వు కూడా కాంగ్రెస్?ప్రభుత్వాన్ని కూల్చేస్తానని మాట్లాడడం నీ మూర?త్వానికి అర్థం పడుతోంది. ఓ పాస్?పార్ట్ దొంగవు నువ్వు సీఎం కాగా లేనిది.. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి.. రాజకీయాల్లో స్వతంత్రంగా ఎదిగి..

కష్టపడి సీఎం పదవి చేపట్టిన రేవంత్?రెడ్డికి నీకు పోలీకా. దేశంలోనే దరిద్రమైన పాలన అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది.. రేవంత్ రెడ్డి ముఖం చూడలేక కేసీఆర్ అసెంబ్లీకి రాలేదు. మేము గేట్లు తెరిస్తే.. 4నలుగురు తప్ప బీఆర్ఎస్ లో ఎవరూ మిగలరు. మెదక్ లో వెయ్యి కోట్లు ఖర్చు చేసినా కూడా మీరు గెల్వరు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో 15 ఎంపీ సీట్లు గెలుస్తది' అని మంత్రి ధీమావ్యక్తంచేశారు.


**పాపాలకు ప్రాయశ్చితం చేసుకో**

'కేసీఆర్.. నీ కుటుంబాన్ని చూసే జాలేస్తుంది. కవిత అవినీతి అక్రమాలతో తీహార్ జైలులో ఉన్నరు. ఆమె రెండేండ్ల దాకా బయటకు రాదు. బిడ్డ చేసిన

పనికి క్షమాపణలు చెప్పి పాపాలకు ప్రాయశ్చితం చేసుకో. ఫోన్?ట్యాపింగ్?కేసులో కేసీఆర్, కేటీఆర్ జైలుకు పోతరు. రావులు అందరూ జైలుకు వెళ్తే చర్లపల్లి

జైల్ సరిపోదు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వ్యవహారంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి జైలుకు వెళ్తారు.. ఎన్టీఆర్ కు చంద్రబాబు వెన్ను పోటు పొడిచిన వ్యవహారంలో కేసీఆర్ కూడాఉన్నరు'అని కోమటిరెడ్డి అన్నారు.

# పరిపాలన దక్షితలో శ్రీరాముడు మేటి



పరిపాలనలో శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకోవాలని కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. శ్రీరామ నవమి పురస్కరించుకొని కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని రెండవ రోడ్డులో గల శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన సీతారాముల కల్యాణ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుమార్తె పట్నం మనిషా రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ శ్రీరాముడు అన్ని వర్గాలకు ఆదర్శ ప్రాయుడని పరిపాలన అధ్యక్షతన శ్రీరాముని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యం శ్రీరంగం , కొప్పిశెట్టి దినేష్ కుమార్, సాదు ప్రతాపరెడ్డి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ,శివ పటేల్ గౌడ్ ,శ్రీకాంత్ పటేల్ గౌడ్, రాము, ప్రసన్న కుమార్, అరవింద్ రెడ్డి ,మేకల మైఖేల్ రేష్మ, మనీ ,వాణి , తదితరులు పాల్గొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

# రాములవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి




సీతారాముల వారి ఆశీస్సులు ప్రజల అందరిపై ఎల్లవేళలా ఉండాలని దీనబంధు కాలనీ సొసైటీ అధ్యక్షులు మహేందర్ నాయక్ అన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా శ్రీచక్రిపురం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంటేశ్వరస్వామివారి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదిన వేడుకలలో కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్ణయం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అశేష భక్తజన సందోహం మధ్య దేవాలయ ప్రధాన అర్చకులు, సుప్రసిద్ధ పురోహితులు శ్రీహరి ఆచార్య మంత్రోచ్ఛారణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువల నిర్వహించడంపై ఆనందం వ్యక్తం చేశారు. సీతారాముల కృపతో ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు.

# హెూరాహెూరీగా కాంగ్రెస్,బి ఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభల పై డాన్స్



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 17

సూర్యాపేట జిల్లా మండల పరిధిలోని రఘునాథ పాలెం గ్రామంలో శ్రీరామ నవమి మహెూత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బి ఆర్ఎస్ ల ఆధ్వర్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలు ఇట్టి కార్యక్రమానికి

డాన్స్ మాస్టర్ డైరెక్టర్ రమేష్ అలాగే సినీ హీరోయిన్,జన్సీ ఆధ్వర్యంలో అలరించిన ఆట పాట వేల సంఖ్యలో వీక్షించిన ప్రజలు

## కేసీఆర్ఫ్రస్టేషన్‌లో ఉన్నడు..

- మొదటి పేజి తరువాయి

మాజీ మంత్రి, కాంగ్రెస్‌సీనియర్‌నేత జానారెడ్డి కౌంటర్ స్ట్రాంగ్‌కౌంటర్‌ఇచ్చారు. బీఆర్ఎస్ నేతలు ఫ్రస్టేషన్ లోఉన్నారని, రేవంత్‌సర్కార్‌కు ఎలాంటి ఢోకా లేదన్నారు. అసెంబ్లీ ఫలితాలే ఎంపీ ఎన్నికల్లో రిపీట్?అవుతాయని స్పష్టంచేశారు. ఇవాళ జానారెడ్డి మీడియాతో మాట్లాడుతూ 'ప్రజలే పట్టుకొమ్మలై కాంగ్రెస్ కు అండగా నిలిచారు. ప్రభుత్వాన్ని కూల్చాలని ట్రై చేసేళ్లకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. బీఆర్ఎస్?నేతలకు కాంగ్రెస్?ను విమర్శించే అర్హత లేదు. పదేండ్ల పాలనలో వాళ్లు?ఏమీ చేయలేదు. రాజకీయ లబ్ధికోసమే గులాబీ పార్టీ ప్రజలను రెచ్చగొడుతోంది. వచ్చే ఎన్నికనల్లో బీఆర్ఎస్?కు శృంగభంగం తప్పదు. తెలంగాణ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ. ప్రజల మద్దతు మాకే ఉంది' అని జానారెడ్డి అన్నారు.

## రాబోయే 20ఏళ్లు రాహుల్ గాంధీనే ప్రధాని

- మొదటి పేజి తరువాయి

కోసమే తెచ్చామని మోదీ చెబుతున్నారని, అదే నిజమైతే సుప్రీంకోర్టు ఈ వ్యవస్థను ఎందుకు రద్దు చేసిందని ప్రశ్నించారు. పారదర్శకత ఉంటే ఎలక్టోరల్ బాండ్స్ కొన్న వారిని, ముఖ్యంగా బీజేపీకి డబ్బులు ఇచ్చిన వారి పేర్లను ఎందుకు బయటపెట్టడం లేదన్నారు. ఎలక్టోరల్ బాండ్స్ ప్రపంచంలోనే అతి పెద్ద దోపిడీ పథకమన్నారు రాహుల్.

## కోడికత్తి డ్రామాకి ఓ దళితుడ్ని బలి చేశారు... ఇప్పుడు మరో బీసీని బలి చేస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

ఒక బీసీని బలి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "బలహీన వర్గాలకు చెందిన పిల్లలను మీ కార్యాలయాల్లో బంధించి థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా? బీసీలంటే మీకు అంత చులకనగా ఉందా? రాష్ట్రంలో ఉన్న కోట్లాది మంది బీసీలు ఇవాళ తెలుగుదేశం పార్టీకి వెన్నెముక. అలాంటి వారిపై ఈ రకమైన దౌర్జన్యం జరుగుతుంటే టీడీపీ చూస్తూ ఊరుకుంటుంది అనుకుంటున్నారా? కచ్చితంగా దీని పర్యవసానాలు అనుభవిస్తారు" అంటూ పట్టాభి హెచ్చరించారు.

## రావణుడి ప్రతిరూపం అయిన చంద్రబాబు నోటి వెంట ఇలాంటి అబద్ధాలు కాక ఇంకేం వస్తాయి?

వైసీపీ పాలనలో 'హిందూ భక్తుల మనోభావాలపై గొడ్డలి పోట్లు' అనదగ్గ సుమారు 160 ఘటనలు జరిగినా ప్రభుత్వం పట్టించుకోలేదంటూ టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన ట్వీట్ పై మంత్రి రోజా స్పందించారు. రావణుడి ప్రతిరూపం అయిన చంద్రబాబు నోటివెంట ఇలాంటి అబద్ధాలు కాకుండా ఇంకేం వస్తాయని విమర్శించారు. "విజయవాడలో అభివృద్ధి పేరిట నువ్వు కూల్చేసిన ఎన్నో ఆలయాలను పునర్ నిర్మించింది జగన్ ప్రభుత్వం. మా ప్రభుత్వం రామతీర్థానికి భారీగా నిధులు కేటాయించి దాన్ని మహాద్భుతంగా నిర్మిస్తోంది. నీలాంటి రాక్షసులు చెప్పేదే చరిత్ర కాదు... రామరాజ్యాన్ని పోలి న జగనన్న పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారు. ఈ ఎన్నికలతో మీ తెలుగుదేశం పా ర్టీ చరిత్ర సమాప్తం కానుంది. ప్రజకు ఇక నిత్య దీపావళి" అంటూ రోజా ట్వీట్ చేశారు.

## బీసీ బిడ్డను ఇరికించే ప్రయత్నం..

ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై జరిగిన రాయి దాడి ఘటనపై ఏపీ టీడీపీ చీఫ్ అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందించారు. గత ఎన్నికల సమయంలో కోడికత్తి డ్రామాతో ఎస్సీ బిడ్డను ఐదేళ్లపాటు జైలు పాలు చేశారని, ఇప్పుడు గులకరాయి డ్రామాలో బీసీ బిడ్డ సతీశ్‌ను ఇరికించేందుకు జగన్ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. గులకరాయి ఘటనకు, టీడీపీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. కోడికత్తి సమయంలో అధికారంలో ఉన్నవారే బాధ్యత వహించాలని నాడు అన్నారని, ఇప్పుడు అధికారంలో ఉన్నవారే దీనికి బాధ్యత వహించాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

**బోండా ఉమను ఇరికించే యత్నం**

గులకరాయి కేసులో టీడీపీ నేత బోండా ఉమామహేశ్వరరావును ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని టీడీపీ నేత కేశినేని చిన్ని ఆరోపించారు. బీసీ యువకుల్ని బెదిరించి ఉమామహేశ్వరరావు పేరు చెప్పించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కేసుల పేరుతో టీడీపీ క్యాడర్‌ను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కోడికత్తి డ్రామాకి ఓ దళితుడ్ని బలి చేశారు... ఇప్పుడు మరో బీసీని బలి చేస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

సీఎం జగన్ పై రాయితో దాడి వ్యవహారంలో వడ్డెర సామాజికవ ర్గానికి చెందిన మైనర్లను బలిపశువులను చేస్తున్నారంటూ టీడీపీ నేతలు మండిపడుతున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ దీనిపై మీడియా సమావేశం నిర్వహించారు. నాడు 2019లో కోడికత్తి డ్రామాకి ఒక దళితుడ్ని బలి చేశారని, ఇప్పుడు

## తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలకు నేడు నోటిఫికేషన్

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఎన్నికలకు రేపు నోటిఫికేషన్ విడుదల కానుంది. దేశంలో సార్వత్రిక ఎన్నికలు ఈసారి 7 దశల్లో జరగనుండగా... తెలుగు రాష్ట్రాల్లో నాలుగో దశలో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏపీలో లోక్ సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగాల్సి ఉండగా... తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు రేపు (ఏప్రిల్ 18) నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. నోటిఫికేషన్ వచ్చిన క్షణం నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఏప్రిల్ 18 నుంచి 25వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. ఈ నెల 26న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన చేపడతారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 29 వరకు గడువు ఉంటుంది. అనంతరం మే 13న ఏపీలో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు... తెలంగాణలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. అన్ని విడతల పోలింగ్ పూర్తయ్యాక జూన్ 4న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపడతారు. నాలుగో దశలో... ఏపీ, తెలంగాణ రాష్ట్రాలే కాకుండా మరో 7 రాష్ట్రాల్లోనూ, కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూకశ్మీర్ లోనూ ఎన్నికలు జరగనున్నాయి. ఈ విడతలో మొత్తం 96 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. నాలుగో విడతలో ఏపీ (25), తెలంగాణ (17), మహారాష్ట్ర (11), బీహార్ (5), మధ్యప్రదేశ్ (8), ఉత్తరప్రదేశ్ (13), ఒడిశా (5), పశ్చిమ బెంగాల్ (8), ఝార?ండ్ (3), జమ్ము కశ్మీర్ (1) లో ఎన్నికలు చేపడతారు.

# ప్రభుత్వ షెడ్యూల్ పాటించని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ .



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ పాఠశాల పరీక్షలు నిర్వహించడానికి నిర్ణయించిన షెడ్యూల్ కంటే ముందే అత్యుత్సాహంతో కొంతమంది ప్రయివేట్ కార్పొరేట్ యాజమాన్యాలు పరీక్షలు నిర్వహించి ఇష్టానుసారంగా వ్యవహరించడం పట్ల ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం సత్తుపల్లి డివిజన్ కమిటీ మండిపడింది. తక్షణమే జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి అట్టి పాఠశాలలను గుర్తించి వాటి గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయి శేష డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గుర్తింపును రద్దు చేయకుండా అధికారులు కాలయాపన చేస్తే విద్యార్థులుగా ప్రత్యక్ష ఉద్యమాల ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఫైన్ విధించి చేతులు దులుపుకోవడం కాకుండా వారి పట్ల కఠినంగా వ్యవహరించి భవిష్యత్తులో ఇలాంటి సందర్భాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అత్యుత్సాహాన్ని ప్రదర్శించి ముందస్తుగా పరీక్షలు నిర్వహించడం మానుకోవాలని, లేదంటే భవిష్యత్తులో పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని, అలాంటి యాజమాన్యాలపై తీవ్రంగా ధ్వజమెత్తారు. ప్రభుత్వం ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం కాకుండా ఏకంగా మూడుసార్లు పరీక్షలు వాయిదా వేయడం గందరగోళానికి గురిచేసిందని, ఈ కారణం చేతనే యాజమాన్యాలు ముందస్తు పరీక్షలు పెట్టుకోవాల్సి వచ్చిందని, పాఠశాల విద్యాశాఖ కూడా ఈ తప్పిదానికి బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు వర్ధిబోయిన యశ్వంత్, డివిజన్ సహాయ కార్యదర్శి తిరుమల్, వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మదన్, నేహా రెడ్డి, సభ్యులు అశోక్, మహేష్, ఈశ్వర్ కళ్యాణ్, నిర్మల, పావని తదితరులు పాల్గొన్నారు.

# ఈపీ ఆపరేటర్ల సూటబుల్ జాబ్ సమస్య, మరియు ఇతర సమస్యలు పరిష్కరించాలి.

- డైరెక్టర్ "పా" ఎన్ వి కే శ్రీనివాస్ కి జి ఎం పర్సనల్ బి హనుమంత రావుకి వినతి పత్రాలు అందజేసిన ఆపరేటర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఏప్రిల్ 17,** సింగరేణి వ్యాప్తంగా ఓసి గనులలో పనిచేస్తున్న ఈ పీ ఆపరేటర్ల సూటబుల్ జాబ్ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతూ ఈ పీ ఆపరేటర్ల ఆధ్వర్యంలో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో డైరెక్టర్ "పా" ఎన్ వి కే శ్రీనివాస్ కి, జి ఎం పర్సనల్ బి హనుమంత రావుకి బుధవారం నాడు వినతి పత్రాలు అందజేశారు, సందర్భంగా ఆపరేటర్స్ నాయకులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ ఈ పి ఆపరేటర్ల సూటబుల్ జాబ్ సమస్యకు సంబంధించి గత రెండున్నర ఏళ్ల క్రితం కేంద్ర కార్మిక శాఖ అధికారుల మధ్యవర్తిత్వంలో హైదరాబాదులో సింగరేణి యాజమాన్యానికి ఆరు కార్మిక సంఘాలకు కుదిరిన వ్రాతపూర్వక ఒప్పంద నేటికీ అమలు కానీ కారణంగా అనారోగ్య కారణంగా ఆపరేటర్లుగా భారీ యంత్రాలు నడపటానికి అర్హులు కానీ ఆపరేటర్లకు (మెడికల్ అన్ ఫిట్) వారి డిసిగ్నేషన్ మారకుండా న్యాయం చేసే విధంగా ఒక కమిటీని వేసి త్వరగతిన సమస్య పరిష్కరిస్తామని ఆ ఒప్పందపు సారాంశం నేటికీ కమిటీ వేయని కారణంగా అనేకమంది ఆపరేటర్లు డి ప్రమోట్ జనరల్ మజ్దూర్లుగా పని చేయాల్సిన ప్రత్యేక పరిస్థితి ఉందని దయచేసి ఉత్పత్తి ఉత్పాదికతలో ప్రధాన భూమిక పోషించే ఆపరేటర్ల సూటబుల్ జాబ్ సమస్య పరిష్కరించాలని కోరారు, ఈపి ఆపరేటర్ల కు న్యాయం చేసే విధంగా తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతున్నాం అన్నారు, అలాగే కొత్తగూడెం రీజియన్ స్థాయిలో "బి" గ్రేడ్ (గ్రేట్ టెస్ట్ లో క్వాలిఫైడ్ అయి అర్హులైన ఆపరేటర్లు ఐదుగురికి బ్యాడ్ డేట్ ఇచ్చి న్యాయం చేయాలి, కొత్తగూడెం రీజియన్ స్థాయితో పాటు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఓపెన్ కాస్ట్ గనులలో పనిచేస్తున్న రెండేళ్ల సర్వీసు పూర్తిచేసిన "సి" గ్రేడ్ ఆపరేటర్లకు అందరికీ సత్వరమే గ్రేట్ టెస్టులు నిర్వహించి "సి" గ్రేడ్ ప్రమోషన్స్ ఇవ్వాలి, కొత్తగూడెం రీజియన్ స్థాయిలో వివిధ ఓసీలలో పనిచేస్తున్న ఆపరేటర్లకు సంబంధించి ఇటీవల మణుగూరులో నిర్వహించిన బి గ్రేడ్ మరియు ఏ గ్రేడ్ క్వాలిఫైడ్ అయినా అర్హులకు ప్రమోషన్స్ ఆర్డర్స్ వెంటనే ఇవ్వాలి, కొత్తగూడెం రీజియన్ నుండి గోదావరిఖని టీటీసీకి శిక్షణ తరగతులకు హాజరయ్యే ఆపరేటర్లకు రాను బోను ఓడి ఇవ్వాలి, ఇన్సెంటివ్ పునః సమీక్షించాలి , ప్లే డే, పీ హెచ్ డీ లపై మైనస్ ఒన్ ఆంక్షలు ఎత్తివేయాలి , ఓసి గనులలో అవసరమైన డోజర్స్, గ్రేడర్లు వాటర్ స్ప్రింక్లర్లు మరియు ఇతర భారీ యంత్రాలు చెల్లించిన సొమ్ముకు తగ్గ పనిచేసే నాణ్యమైన యంత్రాలు కొనాలి, డంపర్ మరియు వాటిని నడిపే ఆపరేటర్లకు కుదుపులు తక్కువగా ఉండే రేడియల్ టైర్లనే కొనుగోలు చేయాలి, నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలు సాధించిన సందర్భంగా సింగరేణి ఉద్యోగులందరికీ ఒక జ్ఞాపిక బహుకరించాలి మరియు స్వీట్స్ అందజేయాలి పై సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని కోరుతున్నామన్నారు, ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, సీరా శ్రీనివాస్, రాజశేఖర్, ఎండి యాకుబ్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల మద్దతుకు కృషి చేద్దాం,



**గుంతకల్: ఏప్రిల్ 17 సీకే న్యూస్ గుంటకల్ నియోజకవర్గం రిపోర్టర్ (రాజు)** గుంతకల్ పట్టణంలోనే కాకుండా నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలు టిడిపికి తోడ్పాటు ఇచ్చేలా ముస్లిం మైనార్టీలు నాయకులు కృషి చేయాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జయరాం పేర్కొన్నారు. పట్టణంలోని సిద్ధార్థ నగర్ లో ఆయన ముస్లిం మైనార్టీలతో సమావేశం నిర్వహించారు. చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవడమే తమ లక్ష్యం అని చెప్పాడు.

# భువనగిరి పార్లమెంట్ ఎన్నికలకు నేటి నుండి నోటిఫికేషన్ జారీ తో పాటు నామినేషన్లు స్వీకరణ....





- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జండగే

**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 17:** భువనగిరి పార్లమెంట్ ఎన్నికలకు నేటి నుండి నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జండగే తెలిపారు. బుధవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో ఆయన మీడియా ప్రతినిధులతో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై వివరించారు. నేటి (18 వ తేది)నుండి ఈనెల 25 వ తేదీ వరకు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు జిల్లా కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. తేదీ 21న ప్రభుత్వ సెలవు సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ఉండదని తెలిపారు. 26 వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుందని, నామినేషన్ల ఉపసంహరణకు 29 వ తేదీ చివరి తేదీ అని, వచ్చే మే నెల 13వ తేదీ పోలింగ్, జూన్ 4 వ తేదిన కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక అభ్యర్థి నాలుగు సెట్ల వరకు గరిష్టంగా నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చని, పోటీ చేసే అభ్యర్థులు ఫామ్ 26 లో అన్ని వివరాలను పూరించి నామినేషన్ దాఖలు చేయాలని, ఫామ్- 26 ద్వారా అఫిడవిట్ దాఖలు చేయాలని, అఫిడవిట్లో విద్యార్హతలు, కేసులు , క్రిమినల్ యాంటిసిడెంట్స్ తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు జనరల్ అభ్యర్థులు 25 వేల రూపాయల సెక్యూరిటీ డిపాజిట్ సమర్పించాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అందులో సగం డబ్బులు సెక్యూరిటీ డిపాజిట్ చేయాలని, కుల ధృవీకరణ పత్రాలు సమర్పించాలన్నారు. నామినేషన్ తో పాటు పోటీ చేసే అభ్యర్థి 25 సంవత్సరాలు వయసు కలిగి ఉండి, భారతీయుడై ఉండాలని, ఏదైనా నియోజకవర్గము నుండి ఓటరుగా నమోదయి ఉండాలని, గుర్తించిన రాజకీయ పార్టీల అభ్యర్థులను ఒకరు ప్రతిపాదిస్తే సరిపోతుందని, గుర్తింపు పొందని రాజకీయ పార్టీ, అలాగే స్వతంత్ర అభ్యర్థులను మాత్రం పదిమంది ప్రతిపాదించవలసి ఉంటుందన్నారు. ఎన్నికల ఖర్చు నిర్వహణ కోసం ఏదేని జాతీయ బ్యాంకులో బ్యాంకు ఖాతా తెరవాలని, నామినేషన్ వేసే ముందు బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలన్నారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా 100 మీటర్ల పరిధిలో ఇతరులకు అనుమతి ఉండదని. అభ్యర్థితో పాటు మరో నలుగురు వ్యక్తులు, మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు 7 అసెంబ్లీ సెగ్మెంట్లల్లో %ూు, ూూ, ఎు, ఖీూ% 58 టీములు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘన కాకుండా పర్యవేక్షిస్తున్నాయని, మొత్తం 245 సెక్టోర్ ఆఫీసర్స్ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని, ఒక సెక్టోర్ అధికారికి 10 నుండి 12 పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో కనీస వసతులు కల్పించడం జరుగుతుందని, ర్యాంప్, త్రాగునీరు, ఫర్నీచర్, లైటింగ్, విద్యుత్ ఏర్పాట్లు, టాయ్లెట్స్, నీడ తదితర వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ ప్రచారంలో భాగంగా %వీజవీజ% కమిటీ ద్వారా ముందస్తు మీడియా అనుమతులు పొందాలని తెలిపారు. ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా స్వాధీనం చేసుకున్న సీజర్ ఆభరణాలు, నగదును జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఆధ్వర్యంలో ఉంచడం జరుగుతుందని, ఎన్నికలకు సంబంధం లేని వాటిని గ్రీవెన్స్ కమిటీ ద్వారా తిరిగి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు సంబంధించి 70 లక్షల 32 వేలు సీజర్ చేసినట్లు తెలిపారు. సువిధ ద్వారా ఆన్లైన్ అనుమతులు పొందాలని, ఆఫ్ లైన్ అనుమతులు అయితే సహాయ రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో సంతకంతో దరఖాస్తులు ఇవ్వాలని, ప్రతిది ఎన్ కోర్ లో నమోదు అవుతుందని తెలిపారు. ఇప్పటి వరకు వచ్చిన 209 అనుమతులకు సంబంధించి 85 అనుమతులు ఆమోదించడం జరిగిందని, 74 అనుమతులు తిరస్కరించడం జరిగిందని, 25 అనుమతులు పురోగతిలో వున్నాయని, 13 పెండింగ్ లో వున్నాయని, 12 క్యాన్సిల్ కావడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై ఎవరైనా సి -విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చునని, ముఖ్యంగా యువత తమ ఆండ్రాయిడ్ ఫోనులలో యాప్ డౌన్ లోడ్ చేసుకొని ఫిర్యాదులు చేయవచ్చునని, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో సి - విజిల్ విధానాన్ని అందరూ తమ బాధ్యతగా భావించాలని కోరారు. ఒక అసెంబ్లీ సెగ్మెంటుకు 5 చొప్పున మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భువనగిరి పార్లమెంట్ సంబంధించి 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో మొత్తం 2141 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 8,96,219 మంది పురుషులు, 9,08,632 మంది స్త్రీలు, 79 మంది ఇతరులతో మొత్తం 18 లక్షల 4 వేల 930 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి అక్కడే డిస్ట్రిబూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, జూన్ 4 న కౌంటింగ్ మాత్రం భువనగిరి పట్టణం లోని అరోరా కాలేజీలో నిర్వహించడం జరుగుతుందని, అందుకోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ మే 13వ తేదీన పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయాలని జిల్లా కలెక్టర్ మీడియా ముఖంగా ప్రజలను కోరారు. మీడియా సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. వెంకటేశ్వర రావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, తదితరులు ఉన్నరు. అనంతరం కలెక్టరేటులో ఏర్పాటు చేసిన మీడియా సెంటరును జిల్లా కలెక్టరు ప్రారంభించారు.



# గూడెం గోవింద్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన మంత్రి జూపల్లి

**రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** కొల్లాపూర్ నియోజకవర్గం లోని చిన్నంబావి మండలం గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోవింద్ గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ నిమ్స్ హాస్పటల్ చికిత్స పొందుతూ బుధవారం మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు గూడెం గ్రామానికి వెళ్ళి గోవింద్ భౌతికకాయానికి పూలమాలతో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తనకు ఎంతోగానో నమ్మకమైన వ్యక్తి మరణించడంతో మంత్రి భావోద్వేగానికి లోనయ్యారు రానున్న రోజుల్లో ఆదుకుంటామని మంత్రి మాట్లాడుతూ తెలిపారు ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజకవర్గ ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# పలు కుటుంబాలు టిడిపిలో చేరిక



**గుంతకల్ :ఏప్రిల్ 17 సి కె న్యూస్ గుంటకల్ నియోజకవర్గం రిపోర్టర్ (రాజు)** గుంతకల్ పట్టణం 23వ వార్డుకు చెందిన 50 కుటుంబాలు కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం ఆద్వర్యంలో టిడిపి పార్టీలో చేరారు. వారు మాట్లాడుతూ.. గుంతకల్లులో ఎన్డీఏ కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం ను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ యస్మిన్, గుజిరి కాజా, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనం గా సీతా రాములా కళ్యాణం



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతి నిధి...ఏప్రిల్ 17,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, టేకులపల్లి మండలం, మొక్కం పాడు తండా లోని అభయా ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీనివాసచార్యులు పూజారి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు.... కల్యాణోత్సవానికి ముందు లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పం పాటిస్తూ మహోత్సవం ను ఘనంగా నిర్వహించారు సీతాదేవికి మాంగళ్యధారణ, తలంబ్రాలు ,మొదలైన కార్యక్రమాలతో శాస్త్రోక్తకంగా సాంప్రదాయ బద్ధంగా కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.
కళ్యాణ అనంతరం అన్నదానా కార్యక్రమం నిర్వహించారు ఈ రామనవమి వేడుకలో గ్రామ ప్రజలు, రామ భక్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శ్రీరామచంద్రుడి కళ్యాణ మహోత్సవం....

**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 17:** స్థానిక పోచమ్మ తల్లి దేవాలయం వద్ద శ్రీ భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర ప్రభు కళ్యాణ మహోత్సవం పండితులు ఆలేటి రంగన్న గారి ఆధ్వర్యంలో చాలా ఘనంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో బొట్ల విశ్వేశ్వర్ సుభాషిని మరియు సీత జలంధర్ శశికళ దంపతులు కూర్చున్నారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొట్ల పరమేశ్వర్, ప్రముఖ పత్రికా పాత్రికేయులు తిరునగారి శ్రీనివాస్, సబ్బన్ సుభాష్, బండ శ్రీనివాస్, పాశికంటి శ్రీనివాస్, శీల వెంకటేష్, దయ్యాల సిద్ధులు, గాడిపెల్లి కృష్ణమూర్తి, నమిలే నరసింహులు, చిట్టిమిల్ల సిద్ధులు, పిడిశెట్టి తిరుపతయ్య, శివశంకర్, సుగంధి, నందిని, లహరి, నందిని, భానుచందర్, గణవర్ధన్, కార్తీక్, భరత్, రాజు, మనోజ్, నాని తదితరులు పాల్గొన్నారు...

# మూడోసారి ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థే గెలవాలి

- పార్టీ ద్రోహులకు గుణపాఠం చెప్పాలి
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (17-04-2024)**మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన వైసిపి నాయకులు మేరిగ మురళిని భారీ మెజార్టీతో గెలిపించాలి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని గూడూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు బుదవారం తిరుపతి లోని మంత్రి క్యాంపు కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మేరిగ మురళీధర్ భారీ మెజార్టీతో గెలిచేందుకు వైసిపి నాయకులంతా కృషి చేసి పార్టీ ద్రోహులకు గుణపాఠం కలిగేలా ఎన్నికల్లో పనిచేయాలని సూచించినట్టు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి జరిగిన రెండు ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా వైసీపీ అభ్యర్థులు పోటీ చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. తిరిగి మూడోసారి కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజారిటీతో విజయం సాధించి పార్టీ మారిన ద్రోహులకు చెంప పట్టు లా ఉండాలని ఎప్పటికీ గూడూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దే అనేలా కృషి చేయాలని మంత్రి పెద్దిరెడ్డి చెప్పినట్టు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో గూడూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఎం ఆర్ సి రెడ్డి,,జగనన్న సేవా సమితి అధ్యక్షులు ఊటుకూరు మహేంద్ర రెడ్డి, గూడూరు నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు, నియోజకవర్గ ఎన్నికల మేనేజ్మెంట్ కన్వీనర్ చేవూరు విజయ మోహన్ రెడ్డి, కోడూరు మీరా రెడ్డి, బత్తల రాజేష్, గోపాల్ తదితరులు ఉన్నారు.

## కనకదుర్గ దేవాలయంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం..





**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 17 :**స్థానిక కనకదుర్గ దేవాలయంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణం ఆలేరు వైశ్య సంఘం మరియు వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగినది.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి సీతారాముల ఆశీర్వాదం పొందినారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సారాబు సంతోష్ కుమార్,సముద్రాల రవి,సముద్రాల శ్రీనివాస్,తోట ప్రశాంత్,సముద్రాల శ్రీనివాస్ (అక్షయ్ కిరణం) పొద్దుటూరు మల్లికార్జున్ బెల్దే సంతోష్,బచ్చు మణికంఠ, మరియు గుడి చైర్మన్ కొలుపుల హరినాథ్ , కోశాధికారి బేతి రాములు పాల్గొని ఈ కళ్యాణానికి చందా రూపంలో అందించిన ప్రతి ఒక్క ఆర్యవైశ్యులకు సన్మానించి వారికి ధన్యవాదాలు తెలిపినారు..

## శ్రీ సీతా రాములు కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు పట్టువస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ

- తూప్రాన్ రాములోరికి ఉదితభక్తి చాటిన దాత మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్




**చేగుంట ఏప్రిల్ 17 ( సి కే న్యూస్ )**
తూప్రాన్ రాములగడ్డ పై వెలసిన శ్రీశ్రీశ్రీ సీతారాముల కళ్యాణం కు ఉడుతా భక్తి ప్రపత్తులతో ఉదారత చాటారు. మామిళ్ళ జ్యోతి కృష్ణ తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మరియు దేవాలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ముత్యాల పందిరి గడప దేవేందర్, పల్లకి చావా దాత కొడిపాక నారాయణ కౌన్సిలర్, అన్న ప్రసాదం ఆర్య వైశ్య సంఘం, తూప్రాన్ రాములవారిదేవాలయం కు 25000. రూపాయల పర్మినెంట్గా సౌండ్ సిస్టం ను చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ దాత చైర్మన్ కు అందజేశారు, బాజేవాసు టెంటు దాత. జమాల్పూర్ నర్సోజ్ ఆర్కెస్ట్రా దాత, ఉప్పల వినోద్ కుమార్ 25000 రూపాయలు గుడికి దాత, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలంమధు ముదిరాజ్. నందాల శ్రీనివాస్ వైస్ చైర్మన్. %ూ%.రవీందర్ గుప్తా కౌన్సిలర్, జిన్నా భగవాన్ రెడ్డి కౌన్సిలర్,రాజు కౌన్సిలర్ రావెల్లి, ఆర్ఎంపి పిఎంపి అధ్యక్షులు డాక్టర్ మహమ్మద్ అప్సర్, బెస్త నరసింహులు, నాగరాజ్ గౌడ్, ఉమర్, నారాయణ సెట్,పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీరామచంద్రుడి కళ్యాణ మహోత్సవం....





**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 17:**స్థానిక పోచమ్మ తల్లి దేవాలయం వద్ద శ్రీ భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర ప్రభు కళ్యాణ మహోత్సవం పండితులు ఆలేటి రంగన్న గారి ఆధ్వర్యంలో చాలా ఘనంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో బొట్ల విశ్వేశ్వర్ సుభాషిని మరియు సీత జలంధర్ శశికళ దంపతులు కూర్చున్నారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొట్ల పరమేశ్వర్, ప్రముఖ పత్రికా పాత్రికేయులు తిరునగారి శ్రీనివాస్, సబ్బన్ సుభాష్, బండ శ్రీనివాస్, పాశికంటి శ్రీనివాస్, శీల వెంకటేష్, దయ్యాల సిద్ధులు, గాడిపెల్లి కృష్ణమూర్తి, నమిలే నరసింహులు, చిట్టిమిల్ల సిద్ధులు, పిడిశెట్టి తిరుపతయ్య, శివశంకర్, సుగంధి, నందిని, లహరి, నందిని, భానుచందర్, గణవర్ధన్, కార్తీక్, భరత్, రాజు, మనోజ్, నాని తదితరులు పాల్గొన్నారు...



## సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థి మృతి బాధాకరం...

- ప్రిన్సిపాల్ తో పాటు బాద్యులందరిని విధుల నుండి తొలగించి వేయాలి..
- హాస్టళ్లను నరక కూపాలుగా మార్చకండి...
- ప్రేమ సేవా సదనం డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 17:**భువనగిరి లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి మరణం బాధాకరమని, మానవత్వానికే తీరని కలంకమని ,ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా అన్నారు. బుధవారం ఆయన ఆలేరు లో మాట్లాడుతూ72 ఏండ్ల స్వతంత్ర భారత దేశంలో పేద పిల్లలు,విద్యకే కాదు,సరైన ఆహారానికి నోచుకోకపోవడం అమానవీయమన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న ఆరవతరగతి విద్యార్థి చిన్నలచ్చి ప్రశాంత్,హాస్టల్ ప్రిన్సిపాల్,వార్డెన్,సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అస్వస్థతకు గురయ్యారని,సకాలంలో పూర్తి స్థాయి వైద్య సేవలు అందక అకాల మరణం చెంది,కన్నవారికి కడుపు కోత మిగిల్చారన్నారు.బాద్యులను గుర్తించి, విధుల నుండి తొలగించి వేయాలన్నారు.భవిష్యత్ లో ఇలాంటి ఘోరాలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశాంత్ తల్లిదండ్రులకు ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేసియా అందించాలని, ఆ గురుకులంలో చదివే విద్యార్థులకు,తల్లిదండ్రులకు ఉన్నతాధికారులు పూర్తి భరోసా కల్పించాలన్నారు.

# నమ్మక ద్రోహులకు బుద్ధి చెప్పండి

- నమ్మకస్తులను ఆదరించండి
- వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి పిలుపు మాట్లాడుతున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (16-04-2024)**నమ్మకస్తులను ఆదరించి నమ్మకద్రోహులకు రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కోట మండలంలో వైసీపీ అభ్యర్థి మేరిగ మురళీధర్, వైసీపీ నాయకులతో కలిసి ముమ్మర ప్రచారం నిర్వహించారు. వంజివాక దళిత కాలనీలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మానికి అధర్మానికి నడుమ జరుగుతున్నళయుద్ధంలో ప్రజలందరూ ధర్మం వైపు నిలబడాలని పిలుపునిచ్చారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి కరోనా క్లిష్ట సమయంలోనూ ప్రజల వెంటే ఉన్నారని, దేశంలో ఎవరూ అమలుచేయనన్ని సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీ వేకువజామున ఐదు గంటలకే పింఛన్ అందించిన ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. జగన్మోహన్ రెడి సీఎం కావాలంటే మురళి అన్నను గెలిపించుకోవాలన్నారు. అలాగే కేంద్ర నిధుల కోసం ఎంపీ గురుమూర్తి ని గెలిపించాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ మాట్లాడుతూ ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి మీలో ఒకడినై కృషి చేస్తానన్నారు. ప్రజలలో వైసీపీకి ఉన్న ఆదరణ చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. శ్యామ్ ప్రసాద్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు కొత్తపాలెం, గోవిందపల్లి, సిద్ధవరం, ఉత్తమ నెల్లూరు, కర్లపూడి, దొరువుకట్ట, అల్లంపాడు, ఉచ్చూరువారి పాలెం గ్రామాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో వాకాడు మండల వైసీపీ నాయకులు, మూలి కిషోర్ రెడ్డి, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండపైన శివాలయంలో శ్రీ సీతారామ కళ్యాణోత్సవ వేడుకలు




**సి కే న్యూస్ (సంపత్ ) ఏప్రిల్ 17 :**
యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి క్షేత్రం కొండపైన అనుబంధ ఆలయమైన శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. వసంత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ సీతారామ హనుమత్ మూల మంత్ర జపములు దశ శాంతి లాంచసూక్త పారాయణలతో అభిషేకాలు ఆధ్యాత్మ రామాయణ పారాయణం అష్టోత్తర శతనామార్చనలు శ్రీ స్వామివారి కల్యాణోత్సవ వేడుకలు ఆలయ సిద్ధాంతి ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహమూర్తి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈఓ భాస్కర్ రావ్ ఆధ్వర్యంలో ,చైర్మన్ నరసింహమూర్తి ఉద్యోగులు అధికారులు పాల్గొన్నారు.సాయంత్రం నివేదన నీరాజన మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి.

## భద్రాద్రి టాక్సీ స్టాండ్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా పులిహోర పానకం పంపిణీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 17,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీరామనవమి సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్ లో ఉన్నటు వంటి భద్రాద్రి కార్ టాక్సీ స్టాండ్ ఆధ్వర్యంలో ప్రతి ఏడు శ్రీరాముడు కళ్యాణం తిలకించడానికి వచ్చిన యాత్రికులకు మరియు భక్తులకు పులిహోర మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించి రామ భక్తిని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో శీరపు శ్రీనివాస్ రెడ్డి , మురళి ,ఎం శ్రీనివాసరెడ్డి ,లక్ష్మణ్ రమ, ఆరోగ్య ,రెడ్డి గణేష్ ,కళ్యాణ్ ,విజయ్ ,యాకూబ్ నరసింహ ,సురేష్ ,నాని ,ప్రసాద్ సాయి పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ సీతా రాముల వారి కళ్యాణం





- కొల్లాపూర్, వల్లభాపురం గోవర్ధనగిరి, వెలగొండ గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న మంత్రి జూపల్లి
- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:**శ్రీరామ నవమి సందర్భంగా పల్లె పల్లెన అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం జరుగుతుంది. బుధవారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ పట్టణంలోని రామ మందిరం, వీపనగండ్ల మండలంలోని వల్లభాపురం గోవర్ధనగిరి మరియు చిన్నం బావి మండలం వెలగొండ గ్రామాలలో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొనీ స్వామీ వారిని దర్శించుకున్నారు. కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన ఆయా గ్రామాల భక్తులకు మంత్రి జూపల్లి అభివాదం చేస్తూ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు .కళ్యాణానికి విచ్చేసిన మంత్రి ని వేద మంత్రాలతో ఆలయ పురోహితులు ఆశీర్వదించి శాలువాతో సన్మానించారు .కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు సీతా రాముల వారి ఆశీస్సులతో ఎల్లవేళలా సుఖ,శాంతులతో ఉండాలని ఆయన కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఆయా మండల,గ్రామాల ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు మరియు మండల,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆ శ్రీరామరక్ష నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలి.

- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్. శ్రీరామా నవమి సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నియోజకవర్గంలోని సత్తుపల్లి వేంసూరు కల్లూరు పెనుబల్లి మండలాలలో మహోన్నతంగా జరిగిన శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం ను భక్తులతో కలిసి వీక్షించి అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమం లో పాల్గొన్నరు.

ఈ కార్యక్రమం లో సత్తుపల్లి వెంసూరు కల్లూరు పెనుబల్లి , మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కార్యకర్తలు, పట్టణ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

## నేరస్తులకు కొమ్ము కాస్తున్న జగన్ ప్రభుత్వం

దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్



17 ఏప్రిల్ సి కె న్యూస్ చీరాల బాపట్ల ప్రతినిధి:29 ఏళ్ల దళితుల సుదీర్ఘ పోరాట ఫలితంగా శిరోమ మండనం కేసులో ఎమ్మెల్సీ తోటా త్రిమూర్తులకు జరిమానాతో కూడిన జైలు శిక్ష విధించడం శుభ పరిణామం అని దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్ అన్నారు. బుధవారం దళిత మహాసభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శిక్ష ఖరారు చేసిన కొన్ని గంటలలోనే బెయిల్ మంజూరు చేయటం ఎంతవరకు సబబు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కిందిస్థాయి కోర్టు విధించిన శిక్ష హైకోర్టులో కూడా విధించి దళితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన అన్నారు. 29 ఏళ్లుగా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ధైర్యంతో ముందుకెళ్లిన దళిత యువకులను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. రానున్న రోజులలో దళితులు ఐక్య పోరాటాలు చేయకపోతే రాష్ట్రంలో దళితులు జీవించే హక్కు కోల్పోతారని అన్నారు.

ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు నల్లబోతు మోహన్ కుమార్ ధర్మ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా దళిత గిరిజనులు ఐక్యతతో కూడిన పోరాట ఫలితమే తోటా త్రిమూర్తులు శిక్ష పడడానికి ప్రధాన కారణమని అన్నారు. రానున్న రోజులలో కూడా దళిత గిరిజనులు ఐక్యతతో ఉండి రాష్ట్రంలో ఎక్కడ దాడులు జరిగినా ప్రశ్నించే గొంతుకుగా ముందుకు రావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మెరిగ రమేష్ ,ఆర్. దిలీప్, పేరాల జనార్ధన్, పేర్లి రత్నం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 17:స్థానిక శివాలయంలో శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది.భక్తుల శ్రీరామ నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది.శివాలయం నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో అఖిలాండకోటి బ్రహ్మాండనాయుకుడైన శ్రీరాముడు,సీతమ్మల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది.మంగళవాయిద్యాలు,వేద మంత్రోచ్ఛరణలు,భక్తుల జయజయ ధ్వనాల మధ్య జానకీ మాత శిరస్సున శ్రీరామచంద్రమూర్తి జీలకర్ర బెల్లం ఉంచారు.అనంతరం మధ్యాహ్నం 12 గంటల 5 నిమిషాలకు అమ్మవారి మెడలో స్వామివారు మాంగల్య ధారణ చేశారు.శ్రీ సీతారాముల స్వామివారి కళ్యాణంలో పాల్గొన్న బొద్దుల శ్రీను-వీణ,చిక్క వెంకటేష్-రమాదేవి దంపతులు.పూజారి టంగుటూరి ఋషి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.రామయ్య పెళ్లిని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చారు.భక్తులు సీతారాముల పాదాలపై తలంబ్రాలు వేసి ఆశీర్వాదాలు పొందారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేశారు.అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమానికి ఆలయ కమిటీ నిర్వాహకులు చింతకింది రామానుజం,ఎలగందుల శ్రీను,పులగం భాస్కర్,బొద్దుల శ్రీను,చిటిమిల్ల వెంకటేష్, బొమ్మ లింగం,కటకం మురాహరి,కటకం సిద్దిరాజు,కటకం వినయ్, మార్గం శ్రీను,బొద్దుల రమేష్, బొద్దుల దామోదర్,పాశి కంటి సంతోష్, మార్గం నరహరి,పిస్కె ఉపేందర్ మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి:

# గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి.



17 ఏప్రిల్ సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి (రవికుమార్ గోగులమూడి)సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమలు, ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్, డ్యూటీల విషయంలో పాటించాల్సిన నియమాలు, పోలీస్ శాఖ తరుపున ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై ప్రకాశం జిల్లాలోని పోలీస్ అధికారులతో గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి ఐపిఎస్ మరియు ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపియస్ బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ప్రకాశం జిల్లాలో అసెంబ్లీ/పార్లమెంట్ నియోజకవర్గాలు, మండలాలు, పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ స్టేషన్ లు, చెక్ పోస్టుల వివరాలు ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తీసుకుంటున్న చర్యలు మొదలైన విషయాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా ఎస్పీ గారు ఐ.జి కి వివరించారు.

ఈ సందర్భంగా గుంటూరు రేంజ్ ఐజి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా గైడ్ లైన్స్ కు అనుగుణంగా అప్రమత్తత, పారదర్శకత, నిష్పక్షపాతంతో విధులు నిర్వహించాలని, ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఎన్నికల్లో అక్రమాలపై కఠినంగా వ్యవహరించాలని, ప్రతి ఒక్కరూ తమ విధులను %శ్రీ%బాధ్యతాయుతంగా నిర్వర్తించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని సూచించారు.

పోలీస్ స్టేషన్ల పరిధిలో ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, తరచూ పెట్రోలింగ్ చెయ్యాలన్నారు

ఎన్నికల సమయంలో నగదు, మద్యం మరియు ఇతర వస్తువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేలా జిల్లా వ్యాప్తంగా ఉన్న 18 చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీ ముమ్మరం చెయ్యాలన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, %ూూా% (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, ఏఆర్ %ూూా% అశోక్ బాబు, డిఎస్పీలు కిషోర్ బాబు, రామరాజు, అశోక్ వర్ధన్, %జష్ట్ర%. శ్రీనివాసరావు, ట్రైనీ డిఎస్పీ షేక్ షహబాజ్, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, సీఐలు, ఎస్సైలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారం గ్రామస్తుల సమస్యపై సింగరేణి సి. ఎమ్. డి. బలరాం పరిశీలన.



సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.బుధవారం కిష్టారం గ్రామం లో ఉన్న సమస్యలు అన్నింటినీ, వీధి లైట్ దగ్గర నుంచి, సైలో బంకర్ వరకు అన్నింటినీ , సింగరేణి సీ ఎమ్ డి బలరాం కి కిష్టారం ప్రజలు వివరించటం జరిగింది ,ప్రధాన సమస్య సైలో బంకర్ నుంచి వస్తున్నా దుమ్ము ధూళి గురించి, గ్రామ చివరిలో ఉన్న కూలిపోతున్న హరిజన వాడ గురించి, పాఠశాల లో టాయిలెట్స్ సమస్యలు ,సోలార్ పెన్సింగ్ గురించి, గ్రామం లో రోడ్లు డ్రెయినేజీ వ్యవస్థ గురించి ,కిష్టారం టూ సత్తుపల్లి రోడ్డు మరలింపు గురించి, ప్రవేట్ సోర్స్ ఉద్యోగాల గురించి, అసంపూర్తిగా నిర్మించిన పంచాయతీ బిల్డింగ్ గురించీ, గ్రామ యువత నిరుద్యోగుల గురించి, ప్రవేట్ సోర్స్ ఉద్యోగాల గురించీ, చిన్న చిన్న సమస్యలు అన్నింటినీ వివరించటం జరిగింది .

ఇందులో ఐ ఎన్ టియుసి రావి నాగేశ్వరావు ,గ్రామ సర్పంచ్ రేణుకా ఈశ్వర్, ఉపసర్పంచ్ కొలపనేని ధనుంజయ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు దండు యోహాన్ , కాంగ్రెస్ యువ నాయకులు పుచ్చకాయలు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.


## తామర చెరువులో మృతదేహం.




సికే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీరు.పట్టణ చివరిలోని తామర చెరువులో శ్రీరామనవమి రోజు బుధవారం తెల్లవారుజామున తామరచెరువులో ఒక మృతదేహం అనుమానాస్పదంలో కనిపించింది. బుధవారం ఉదయం ప్రజలు చెరువు వైపు వెళ్ళగా మృతదేహం కనపడగానే భయభ్రాంతులకు గురై పోలీసు వారికి తెలియజేయగా ఆ మృతదేహం స్థానిక జోహార్ నగర్ లో నివసిస్తున్న గుంజ మారేశ్వరరావు తండ్రి రాఘవులు ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు వడ్రంగి పని చేసుకుంటూ ఉండేవారని పోలీసు వారు తెలియజేస్తూ అనుమాన స్థితి మృతి కేసు కింద నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలియజేశారు.

## శ్రీ వాసవి కాన్యకాపరమేశ్వరి ఆలయంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

- కళ్యాణంలో 251 మంది దంపతులు,1000 మందికి అన్న ప్రసాద వితరణ



సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 17 :యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక తాగూర్ రోడ్డులో గల ఆర్యవైశ్య శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం రోజు అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశావతారాలలో ఏడవ అవతారం , రావణ సంహారనార్థమై శ్రీరాముడు వసంత రుతువులో చైత్ర శుద్య నవమి గురువారం రోజున పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు జన్మించారన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్ద పెద్ద తాటాకు పందిళ్లు వేసి సీతారాముల కళ్యాణం చేస్తారు. ఆయనకు అరటి పండ్లు అంటే ప్రీతికరం. ఆయనను కొలిచేటప్పుడు తప్పనిసరిగా అరటి పండ్లు సమర్పించవలెను. కళ్యాణం రోజున వడపప్పు , పానకం , నైవేద్యాలు చేసి అందరికీ పంచి పెడతారు. అలాగే ఈ కళ్యాణ ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.అందులో భాగంగా ఈరోజు వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులచే నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో సుమారు 251 మంది దంపతులు పాల్గొన్నారు.1000 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కూరెళ్ల జనార్ధన్,జూలూరు అశోక్ ,మంచి కంటి వెంకటేశం , జూలూరు కృష్ణమూర్తి,బాదం ప్రకాష్,పెద్ద ధనంజయ,తోడుపునూరి సత్యనారాయణ,జిల్లా వెంకటరమణ,పబ్బతి సురేందర్,చింతల వెంకటేశం,పొద్దుటూరి ఉదయ్ కుమార్ , రాజశేఖర్,బెలిదె ఆనంద్ , గణేష్,జూలూరు కిరణ్ , ఇమ్మడి నరేందర్,ప్రొద్దుటూరు నాగేందర్,గాదె కృష్ణ , నంగునూరి సందీప్,బెలిదే ప్రవీణ్ మరియు భక్తులు పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.


## ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకోని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి .

- రాష్ట్ర మైనారిటీ గురుకుల కలశాల ఖమ్మం జిల్లా ఇంచార్జి ఏమ్.డి . ఖాసిం.



సి.కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.అందివచ్చిన ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకోని విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని రాష్ట్ర మైనారిటీ గురుకుల కలశాలల ఖమ్మం జిల్లా ఇంచార్జి ఎండి .ఖాసిం విద్యార్థుల తో అన్నారు. మంగళవారము సత్తుపల్లి పట్టణంలోని మైనారిటీ గురుకుల కలశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతు దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద మైనారిటీ విద్యార్థులకు అని రకాలైన ఉత్తమ విద్యా అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే ఈ మైనారిటీ గురుకుల కలశాలలను ఏర్పాటు చేసారని ఈ అవకాశాన్నీ మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తేలిపారు. ఈ కార్యక్రమములో కలశాల ప్రిన్సిపాల్ కే. వెంకటరామయ్య, ఆర్ ఎల్ సి మేడమ్ అరుణకుమారి, జిల్లా విజిలెన్స్ టీమ్ కే.సీతారాములు ఎమ్ డి.జమీల్ ,జిల్లా విద్యా సమన్వయకర్త ఎస్.కె.అఫ్రోజ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా మైనార్టీ గురుకుల కలశాలల ప్రధానోపాధ్యాయులు మరియు కలశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దంపతులు



సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 17:శ్రీరామనవమి సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య-అనిత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలేరు నియోజకవర్గంలోని యాదగిరిగుట్ట పట్టణంలో,మండలంలోని సైదాపురం,మైలర్ గూడెం,వంగపల్లి గ్రామాల్లో,గుండాలం మండలం సీతారాంపురం,మాసాన్ పల్లి, గ్రామంల్లో,ఆలేరు మండలం సాయిగూడెం గ్రామాల్లోని రామాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.శ్రీరామనవమి సందర్భంగా మైలర్ గూడెం గ్రామంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయా ఆలయ నిర్వాహకులు బీర్ల ఐలయ్య అనిత దంపతులకు శాలువకప్పి స్వామి వారి ఆశీర్వాదం అందజేశారు.

# రామాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామనవమి పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 17 :**మఠంపల్లి మండల కేంద్రంలోని రామాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు ప్రధాన కోడలిలోని కళ్యాణ మండపంలో ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమంలో పండితులు సూర్యనారాయణమూర్తి పండుగ విశేషములు వివరిస్తూ తెలుగువారి పండుగ ఉగాది తర్వాత వచ్చే మరో విశిష్టమైన పండుగ శ్రీరామనవమి అని శ్రీమహావిష్ణువు ఏడో అవతారమైన శ్రీరాముని జన్మదినాన్ని రామనవమిగా జరుపుకుంటారని దేశవ్యాప్తంగా కూడా ఈ శ్రీరామనవమి వేడుకను ఎంతో ఘనంగా జరుపుకుంటారని భక్తిశ్రద్ధలతో రాముని పూజిస్తు శ్రీరాముల కళ్యాణం జరిపిస్తారు శ్రీరామనవమి విశిష్టత ఎంతో ఘనమైనదని అయోధ్య రాజు దశరథ మహారాజు రాణి కౌశల్య దంపతులకు శ్రీరాముడు జన్మించిన శుభసందర్భమే శ్రీరామనవమి తేత్రాయుగంలో చైత్ర యుద్ధ శుద్ధ నవమి రోజున వసంత రుతువు కాలంలో పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నంలో అజిత్ ముహూర్తములు అంటే మధ్యాహ్నాం 12 గంటలకు రాములవారు పుట్టారు. అందుకే ఈ పవిత్రమైన రోజున శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుగుతాయని తెలిపారు. ఇట్టి కన్య కళ్యాణ వేడుకలు భక్తులు వందలాదిగా వచ్చి కళ్యాణాన్ని వీక్షించారు. అనంతరం రామాలయం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఏడున్నర గంటలకు స్వామివారిని గ్రామ పురవీధుల్లో భక్తిపార్వశంతో భజనలు చేస్తూ ఊరేగింపుగా దేవాలయానికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ అధ్యక్షులు తవిడబోయిన జోసు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దాతల సహకారంతో కమిటీ వారి ప్రోత్బల్యంతో ఇట్టి వేడుకలు ఘనంగా జరుపుకుంటామని ప్రతి ఒక్కరు భక్తిపారవస్యంతో వచ్చి కళ్యాణంలో పాల్గొని సీతారాముల ఆశీస్సులు పొందుతారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రామాలయ కమిటీ ఉపాధ్యక్షులు పత్తి వెంకటాద్రి కార్యదర్శి నార్ల గోపి కోశాధికారి చాగంటి శివ పెద్దలు నీలం సాంబయ్య చింతల బిక్షం బొడ్డు వీరయ్య తవిడ బోయిన కృష్ణ కాలనీ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## దుపెల్లి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా భక్తులకు చల్లని నీరు మజ్జిగ. జావేద్ సౌజన్యంతో అందజేత.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 17.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దుప్పెల్లి గ్రామంలో
శ్రీరామ నవమి సందర్భంగా దుప్పల్లిలోని శ్రీ ఆంజనేయస్వామి గుడి దగ్గర భక్తులకు చల్లని మజ్జిగ మరియు చల్లని నీళ్ళు జావేద్ సౌజన్యంతో పంపిణీ చేయటం జరిగింది. హిందూ ముస్లీం బాయీ బాయీ మతాలు వేరైన కానీ, కులాలు ఎన్నున్నా కానీ కులమత తేడాలొద్దు ఒద్దు, హామ్ సబుహాయె హిందూస్థానీఏ కులమైతే ఏముంధి, ఏ మతమైతే ఏమైంది బిన్నత్వంలో ఏకత్వం, అదే కావాలి మన తత్వం
గంగా జమున తెహ్జీబు, మేరా దేశ్ కా షాను నిషాను. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## కొలనుపాకలో సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న యువనేత సంతోష్ కుటుంబ సభ్యులు



**సి కే న్యూస్ (సంపత్ ) ఏప్రిల్ 17 :**కొలనుపాక లోని శ్రీ లక్ష్మీ వీరనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో మాజీ సర్పంచులు చిరబోయిన మల్లేశం,మోత్కూరి ఐలయ్య ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించగా యువనేత భీమగోని సంతోష్ గౌడ్ కుటుంబ సమేతంగా పాల్గొని సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ గౌడ్ మాట్లాడుతూ..సీతారాముల కళ్యాణం లో పాల్గొనడం ఎంతో అదృష్టం అన్నారు. ఇలాంటి అవకాశం తనకు కల్పించిన మాజీ సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భీమగొని సావిత్రి రామచంద్ర%శీ% గౌడ్, నీరజా నరేష్, సమతా రాము గౌడ్, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 19న భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ నామినేషన్ సందర్భంగా ర్యాలీ రోడ్ షో ను జయప్రదం చేయండి





**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 17 :**భువనగిరి పార్లమెంట్ సీపీఐఎం అభ్యర్థి ఎండి జహంగీర్ కు ఓట్లు వేసి గెలిపించిందిగా ఆలేరు పట్టణంలోని కాటమయ్య బస్తీలో బుధవారం రోజున ఇంటింటి ప్రచారం నిర్వహించి బస్తీ వాసులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ..రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ధన బలం అవకాశవాద అభ్యర్థులతో ప్రజల కోసం పనిచేసే ప్రజా నాయకుడు ఎండి జహంగీర్ కి మధ్యలో పోరాటం ఉందని ఈ పోరాటంలో కార్మికులు కర్షకులు పేదలు ఐక్యంగా ధన బలం అవకాశవాదం తో కూడిన అభ్యర్థులను ఓడించాల్సిన అవసరం ఉందని అన్నారు గత 35 సంవత్సరాలుగా ప్రజల కోసం అనేక పోరాటాలు నిర్వహించి ప్రజల కోసమే జీవించిన వ్యక్తి అని మిగతా రాజకీయ అభ్యర్థులు అవకాశవాదంతో పార్టీలు మారిన వారు ధన బలంతో ఎన్నికల్లో గెలవాలి. అనుకునేవారు ఒక వైపులా ఉన్నారని ప్రజా ఉద్యమాలను నడిపే ఎండి జహంగీర్ ఇంకోవైపు ఉన్నారని ప్రజలు ధన బలం అవకాశవాద రాజకీయాలను ఓడించి సిపిఎం పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు.. ఈనెల 19న ఎండి జహంగీర్ నామినేషన్ సందర్భంగా భువనగిరి పట్టణంలో ర్యాలీ రోడ్ షో ఉందని దీనికి సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు గారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గారు హాజరవుతున్నారని అన్నారు. పేదలు కార్మికులు కర్షకులు సిపిఎం నాయకులు మొరిగారి రమేష్ ఘనగాని మల్లేష్ వడ్డేమాన్ బాలరాజు మోరిగాడి అశోక్ అంజయ్య రాజు వడ్డేమాన్ విప్లవ్ బోనగిరి గణేష్ మార్గం వెంకటేష్ కూరెళ్ళ రవి ఎండి ఖలీల్ ఎండి మతిన్ ఎండి అజర్ తదితరులు పాల్గొన్నారు

## అతడే ఒక సైన్యంగా సేవల్లో తరిస్తున్న డా. కృష్ణ చైతన్య స్వామి

రామ భక్తులకు అన్నం పెట్టి ఆకలితీర్చిన నృసింహ సేవా వాహిని.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఏప్రిల్ 17,**
భద్రాద్రి దివ్య క్షేత్రంలో కొలువైఉన్న గోగోవింద కల్పవృక్ష నారసింహుని దివ్య సన్నిధిలో ఈరోజు సుమారు పదివేల మందికి పైగా అన్న ప్రసాదాన్ని అందించడం జరిగినది. రామ కళ్యాణం తిలకించడానికి కాలినడకన వచ్చిన భక్తులకు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం అన్నప్రసాదం అందించి అమ్మ ప్రేమను పంచింది నృసింహ సేవా వాహిని. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ రామ కళ్యాణం కొరకు సుదూర ప్రాంతాలనుండి వచ్చే భక్తులకు ఆకలి తీర్చాలనే ఉద్దేశ్యంతో గత మూడు రోజులుగా ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం సాయంత్రం అల్పాహారం అందించామని ఈ మూడు రోజులు సుమారు ముప్పై ఐదు వేల మందికి పైగా భక్తులకు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం అన్న ప్రసాదాన్ని అందించడం జరిగినదని అన్నారు. ఎంతో మంది నృసింహ సేవా వాహిని సభ్యులు వాలంటీర్లు గా సేవలందించడం జరిగినదని అనేక చోట్ల భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాద కౌంటర్లు ఏర్పాటు చేసి సేవలందించడం జరిగినదని అన్నారు. నిజంగా దక్షిణ అయోధ్య గా పిలవబడే ఈ భద్రాచలంలో రామ సేవలో నృసింహ సేవా వాహిని సేవలందించడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి, ట్రస్టీ శ్రీధర్ శర్మ,నృసింహ సేవా వాహిని సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాడవ తండ, ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా సీతారాముల వారి కళ్యాణం



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 17**
మఠంపల్లి మండలంలోని బాడవ తండా గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జడ్పిటిసి దంపతులు బానోతు జగన్, భారతి నాయక్

దంపతులు పీటల మీద కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ధరవతు నగేష్ సరస్వతి, బానోతు శ్రీను నాగమణి, రమేష్ సుశీల, సైదా బుజ్జి, వాచ్య బుజ్జి, మగత నాగి, పాండు పార్వతి,భీక దంపతులు, సైదా మంగమ్మ దంపతులు ధరవతు రాములు సుమిత దంపతులు రంగా సాల దంపతులు నాగ హాసలి దంపతులు బాడవ తండ మాజీ ఉప సర్పంచ్ బానోతు బాలు నాయక్,పుడమి స్కూల్ అధినేత భూక్య బాబు నాయక్,యూత్ కమిటీ సభ్యులు గుగులోతు నాగేంద్ర, సంతోష్ పురోహితులు విష్ణు మూర్తి తదితరులు పాల్గొన్నారు

## వర్కుడుపల్లి గ్రామంలో కనులపండువగ. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవము.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 17.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వర్కుడుపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి 34వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా గుడి కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు. మాజీ సర్పంచులు మీసాల శేఖరు. దానయ్య. గ్రామ పెద్దలు కొప్పుల యాదిరెడ్డి. సత్యనారాయణ. ఆధ్వర్యంలో నిర్వహించినారు. ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి హాజరైనారు వారిని ప్రత్యేకంగా గుడి కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేసినారు. కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు. పాల్గొన్నారు వచ్చిన భక్తులకు శ్రీరామ ట్రేడర్స్ యజమాని మీసాల నరేష్ అడ్వకేట్ సౌజన్యంతో మంచినీళ్లు అందజేసినారు గుడి అభివృద్ధికి 11,000 రూపాయలు విరాళం కూడా అందజేసినారు వారికి గుడి కమిటీ సభ్యులు ప్రత్యేక శాలువాతో సన్మాన కార్యక్రమం నిర్వహించినారు. మరియు వచ్చిన భక్తులకు అన్నదాన పోషకులు కీర్తిశేషులు బంధారపు శంకరయ్య గౌడ్ హంసమ్మ గార్ల జ్ఞాపకార్థం మనవ రాళు ..మనవళ్లు. కొడు కులు. కోడండ్లు. కూ తుర్లు. అల్లుండ్లు. ఏర్పాటు చేసినారు. బందారపు శంకరయ్య కుటుంబ సభ్యులను ఘనంగా గుడి కమిటీ సభ్యులు సన్మానం చేసినారు. గుడి అభివృద్ధికి వస్తువు రూపంగా ధన రూపంగా విరాళం అందజేసిన ప్రతి కుటుంబానికి గుడి కమిటీ సభ్యులు చైర్మన్ గుడి పెద్దలు కలిసి శాలువాతో సన్మాన కార్యక్రమం నిర్వహించినారు.



## ఈనెల 19న భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ నామినేషన్ సందర్భంగా ర్యాలీ రోడ్ షో ను జయప్రదం చేయండి



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 17 :**భువనగిరి పార్లమెంట్ సీపీఐఎం అభ్యర్థి ఎండి జహంగీర్ కు ఓట్లు వేసి గెలిపించిందిగా ఆలేరు పట్టణంలోని కాటమయ్య బస్తీలో బుధవారం రోజున ఇంటింటి ప్రచారం నిర్వహించి బస్తీ వాసులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ..రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ధన బలం అవకాశవాద అభ్యర్థులతో ప్రజల కోసం పనిచేసే ప్రజా నాయకుడు ఎండి జహంగీర్ కి మధ్యలో పోరాటం ఉందని ఈ పోరాటంలో కార్మికులు కర్షకులు పేదలు ఐక్యంగా ధన బలం అవకాశవాదం తో కూడిన అభ్యర్థులను ఓడించాల్సిన అవసరం ఉందని అన్నారు గత 35 సంవత్సరాలుగా ప్రజల కోసం అనేక పోరాటాలు నిర్వహించి ప్రజల కోసమే జీవించిన వ్యక్తి అని మిగతా రాజకీయ అభ్యర్థులు అవకాశవాదంతో పార్టీలు మారిన వారు ధన బలంతో ఎన్నికల్లో గెలవాలి. అనుకునేవారు ఒక వైపులా ఉన్నారని ప్రజా ఉద్యమాలను నడిపే ఎండి జహంగీర్ ఇంకోవైపు ఉన్నారని ప్రజలు ధన బలం అవకాశవాద రాజకీయాలను ఓడించి సిపిఎం పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు.. ఈనెల 19న ఎండి జహంగీర్ నామినేషన్ సందర్భంగా భువనగిరి పట్టణంలో ర్యాలీ రోడ్ షో ఉందని దీనికి సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు గారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గారు హాజరవుతున్నారని అన్నారు. పేదలు కార్మికులు కర్షకులు సిపిఎం నాయకులు మొరిగారి రమేష్ ఘనగాని మల్లేష్ వడ్డేమాన్ బాలరాజు మోరిగాడి అశోక్ అంజయ్య రాజు వడ్డేమాన్ విప్లవ్ బోనగిరి గణేష్ మార్గం వెంకటేష్ కూరెళ్ళ రవి ఎండి ఖలీల్ ఎండి మతిన్ ఎండి అజర్ తదితరులు పాల్గొన్నారు

## కనులపండువగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు మొగిలిపాక గ్రామంలో.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 17.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలి పాక గ్రామంలో. శ్రీ సీతా రామచంద్రస్వామి. కళ్యాణ మహోత్సవ వేడుకలు వైభవంగా గుడి చైర్మన్ లక్ష్మారెడ్డి కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మామిడి సత్తిరెడ్డి. పబ్బు ఎల్లయ్య గౌడ్. జయసింహారెడ్డి. రచ్చ యాదగిరి ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించినారు. స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు మామిడి సత్తిరెడ్డి కుటుంబ సభ్యులు సమర్పించినారు వారికి గుడి చైర్మన్ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా శాలువాతో వారి కుటుంబాన్ని సన్మాన కార్యక్రమం నిర్వహించినారు. వచ్చిన భక్తులకు నీళ్లు అన్నదానం ఏర్పాటు చేసిన రచ్చ యాదగిరి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి శాలువాతో సన్మాన కార్యక్రమం గుడి కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు నిర్వహించినారు గుడి అభివృద్ధికి వస్తు రూపంగా ధన రూపంగా విరాళం అందజేసిన విరాళ దాత కుటుంబ సభ్యులకు శాలువా తో సన్మాన కార్యక్రమం నిర్వహించినారు మామిడి సత్తిరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరము శ్రీరామనవమి కళ్యాణ వేడుకలు జరుపుకుంటామని మీడియాతో మాట్లాడి. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతారాముల వారి కళ్యాణం లో పాల్గొన్న

- సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు





**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 17:**నల్గొండ జిల్లా చండూరు మండలం కస్థాల గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవానికి సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలెక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు పాల్గొని వేద పండితులచే ఆశీర్వాదం తీసుకొని స్వామివారి దీవెనలను పొందారు.

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న కటికి కిరణ్ కుమార్



**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 17 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామంలో శ్రీ సీతారామ దేవస్థానం ఆలయంలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల యూత్ అధ్యక్షులు కటిక కిరణ్ కుమార్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండుగగా జరిగింది. భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన వంగాల వాసు గౌడ్ వంగాల వెంకన్న గౌడ్ కుటుంబ సభ్యులు.



**సి కె న్యూస్ అలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 17.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం చింతపువ్వు బండ దగ్గర ఉన్న పుణ్యక్షేత్రం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా వంగాల వాసు గౌడు కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు అర్చన. నిర్వహించినారు.

గజ స్థంభం కోసం వంగాల వెంకన్న గౌడ్ 50 వేల రూపాయలు కూడా విరాళం అందజేసినారు. వారి కి వారి కుటుంబ సభ్యులకు శాలువాతో సన్మాన కార్యక్రమం బ్రాహ్మణుల చేత నిర్వహించినారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసినారు.

## పాలేరంతా... రామమయం

- నేత్రపర్వం ఆనందనందనుడి కల్యాణ క్రతువు...!
- శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న దయాకర్ రెడ్డి



**ఖమ్మం రూరల్ సి కె న్యూస్:** పాలేరంతా రామమయమైంది. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో శ్రీరామనవమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఖమ్మం రూరల్ మండలంలోని సాయిగణేష్ నగర్, సత్యనారాయణపురం, చిన్నతండా, పెద్దతండా, సాయిప్రభాత్ నగర్, ఆర్.ఎస్.నగర్ తదితర ప్రాంతాల్లో నేత్రపర్వంగా సాగిన ఆనందనందనుడి కల్యాణ క్రతువులో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పానకం పంపిణీ, అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు.

# కేజ్రీవాల్ అరెస్టుతో బీజేపీ పతనం ప్రారంభం బీజేపీకి 150 సీట్లకు మించి

## రావు తిరుపతి మాజీ ఏంపీ, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చింతామోహన్ వెల్లడి



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (17-04-2024)**గూడూరును మహానగరంలా తీర్చిదిద్దుతాం
దుగరాజపట్నం, మన్నవరం బెల్ ఫ్యాక్టరీల ఏర్పాటే లక్ష్యం
ప్రతి పేద మహిళ ఖాతాలో రూ. లక్ష జమ
శ్రీ సిటీ పరిశ్రమలతో రూ. 25 వేల కోట్ల ఆదాయం ప్రతి డిగ్రీ విద్యార్థికి రూ. 30 వేలు, పీజీ విద్యార్థికి 40 వేలు అందిస్తాం
పేదరిక నిర్మూలనే ఇండియా కూటమి లక్ష్యం తిరుపతి మాజీ ఏంపీ, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చింతామోహన్ వెల్లడి
ఫోటో రైటప్ : 17జీడీఆర్3 - మాట్లాడుతున్న మాజీ ఎంపీ చింతామోహన్ 17జీడీఆర్4 - కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టుతో బీజేపీ పతనం ప్రారంభమైందని, రానున్న సార్వత్రిక ఎన్నికలలో బీజేపీకి 150 సీట్లు రావడం కూడా గగనమేనని మాజీ ఎంపీ, తిరుపతి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చింతామోహన్ అన్నారు. బుధవారం గూడూరులోని హాస్పిటల్ రోడ్డులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గూడూరు పట్టణాన్ని వైజాగ్, చెన్నైలకు ధీటుగా మహానగరంగా తీర్చిదిద్దుతామన్నారు. బీజేపీ తన గొయ్యిని తానే తవ్వుకున్నట్లయిందన్నారు. బీజేపీయేతర పార్టీలన్నింటినీ లక్ష్యంగా చేసుకుని ప్రధాని మోదీ కేసులు బనాయించడం, జైళ్లలో నిర్బంధించడం వంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీతి నిజాయితీకి మారుపేరైన కేజ్రీవాల్ ను సైతం అడ్డుగా ఉన్నాడని ఎన్నికల ముందు నిర్బంధించడం దారుణమన్నారు. ప్రజలు గమనిస్తున్నారని, ఎన్నికలలో బీజేపీకి తగిన గుణపాఠం చెబుతారన్నారు. బీజేపీకి దేశ వ్యాప్తంగా 150 ఎంపీ సీట్లు రావడం కూడా గగనమేనన్నారు. ఇండియా కూటమి విజయం ఖాయమన్నారు. రెండేళ్లలో మధ్యంతర ఎన్నికలు వచ్చే అవకాశం కూడా ఉందని జోస్యం చెప్పారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దేశంలోని ప్రతి పేద మహిళ ఖాతాలో లక్ష రూపాయలు జమ చేస్తారన్నారు. అలాగే రైతులకు రుణమాఫీ చేస్తారన్నారు. డిగ్రీ చదివే విద్యార్థులకు ఏడాదికి రూ. 30 వేలు, పీజీ చదివే విద్యార్థులకు రూ. 40 వేలు అందిససతామన్నారు. దుగరాజపట్నం పోర్టును నిర్మిస్తామని, మన్నవరం బెల్ ఫ్యాక్టరీని సాధిస్తామన్నారు. పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ సమస్యను నిర్మూలిస్తామన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీని ఆదుకుని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి వేమయ్య, చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం.

### ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 17.** పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి. భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తిస్తామని చెప్పడం అలాగే ఉద్యమకారులకు 250 గజాలు ఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ ఇస్తామని ప్రకటించినందున తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్.ఆదేశం మేరకు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ ఆ పార్టీ విజయం కోసం ఉద్యమకారుల ఫోరం.పనిచేస్తుందని ఆయన అన్నారు. భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపిస్తామని వారన్నారు ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ జిల్లా సాంస్కృతిక కార్యదర్శి మల్లం వెంకటేశం.నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య. వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు గణేష్ బొడిగె సుదర్శన్ నోముల శంకర్.శ్రీనివాసచారి లింగయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు

## చింతల నారాయణను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 17 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**
తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామానికి చెందిన పంచాయతీ సిబ్బంది చింతల నారాయణ అనారోగ్యానికి గురై హాస్పటల్ లో చికిత్స పొంది స్వగృహానికి వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు (కెవి), పొన్నం కృష్ణయ్య బుధవారం ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని, ధైర్యంగా ఉండాలని ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, సూదా హనుమంతరావు, రమేష్, చింతల నరేష్, దారా ఆనందరావు, తదితరులు ఉన్నారు.

## పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నా ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైసీపీని గెలిపించాలని గూడూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (17-04-2024)**వైసీపీతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి
ఫోటో రైటప్ : 17జీడీఆర్7 - ఇంటింటి ప్రచారంలో పొణకా దేవసేనమ్మ, రేవంత్ చక్రవర్తి, వైసీపీ నాయకులు

రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలన్నా, అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నా ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైసీపీని గెలిపించాలని గూడూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి, స్వచ్ఛ ఆంధ్ర చైర్పర్సన్ దేవసేనమ్మ, చేవూరు విజయ మోహన్ రెడ్డి, బత్తిని విజయ్ కుమార్ లు ఓటర్లను కోరారు. బుధవారం గూడూరు పట్టణంలోని 13, 15 వార్డులో మాజీ కౌన్సిలర్ షంషీర్ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మేరిగ మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో కుటుంబ సభ్యుడిగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉన్న తమ తండ్రి మేరిగ మురళీధర్ ని గెలిపించి ఆదరించాలని కోరారు. స్వచ్ఛందర చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ అధికారమే లక్ష్యంగా అబద్ధపు హామీలు ఇచ్చే ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ఓడించి వైసిపి ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న గురుమూర్తిని, మేరిగ మురళీధర్ లను గెలిపించాలన్నారు. గూడూరు నియోజకవర్గ ఎలక్షన్ మేనేజ్మెంట్ కన్వీనర్ చేవూరు విజయ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలపరిచిన ముఖ్యమంత్రి ఒక్క జగన్మోహన్ రెడ్డి అని సంక్షేమం, అభివృద్ధి మెరుగుపడాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. ఈ ప్రచారంలో వైసీపీ నాయకులు కాంద్ర నారాయణరెడ్డి, తాళ్లూరు శ్రీనివాసులు, అన్నం మురళి,బట్ట గోపి యాదవ్, సురేష్ రెడ్డి, హాసిం, అన్వర్ భాష, అల్తాఫ్, సంధాని, కాలేశా, హర్షద్, బిక్కు సాహెబ్, పెంచల్ రెడ్డి, బుజ్జి, వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్ రాఘవరెడ్డి, నాసిన హరీష్ గౌడ్, సూర్య గౌడ్, శశి, పూర్ణచంద్ర కబీర్ తదితరులు పాల్గొన్నారు.

## బూర నర్సయ్య గౌడ్ ను భువనగిరి ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

- గునుగంటి స్వామి గౌడ్



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) ఏప్రిల్ 17:**బిజెపి భువనగిరి ఎంపీ అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ధర్మాజీగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గునుగంటి స్వామి గౌడ్ అన్నారు. బుధవారం ఆయన ధర్మాజీగూడెంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతిఒక్క పేదవారికి అందుతున్నాయని అన్నారు. నరేంద్ర మోడీని మరొకసారి ప్రధానిని చేయాలని కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి బూర నర్సయ్య గౌడ్ ను భువనగిరి ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## శ్రీ సీతా రామాంజనేయ క్షేత్రం లో ఘనంగా శ్రీ రామనవమి వేడుకలు




**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (17-04-2024)**గూడూరు : తిరుపతి జిల్లా గూడూరు పట్టణం తిలక్ నగర్ లోని శ్రీ సీతా రామాంజనేయ క్షేత్రం లో బుధవారం శ్రీరామనవమిని పురస్కరించుకొని ఘనంగా వేడుకలను నిర్వహించారు. స్వామి వార్లకు ఆభరణములతో ప్రత్యేక అలంకరణలు చేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఉభయ దాతలుగా బుద్ధ నాదేళ్ల గురుప్రసాద్, కిరణ్మయి దంపతులు వ్యవహారించారు. ఉభయ దాతలు స్వామి వార్లకు వస్త్రాలు,ఆభరణములు బహుకరించి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ పూజా కార్యక్రమాలలో నిర్వాహకులు ఉడతా శరత్ యాదవ్, ముంగర శ్రీధర్ నాయుడు, పద్మాకృష్ణయ్య, శశి యాదవ్,సుబ్బయ్య యాదవ్, విజయ మహేష్,రమేష్ యాదవ్, , హర్ష, బీవీ, పూజారి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాదుడికే ఖమ్మం టిక్కెట్?

సోదరునికి హామీ ఇచ్చి.. కాంగ్రెస్ లో పంతం నెగ్గించుకోనున్న పొంగులేటి?
నేడు కానీ రేపు కానీ అధికారికగా వెలువడే అవకాశం







సీకే న్యూస్ హైదరాబాద్ : గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కారు పార్టీని వదిలి కాంగ్రెస్ లో చేరారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అయితే ఆయన చేరికతో హస్తం పార్టీలో వచ్చిన జోష్ అంతా ఇంతా కాదు.

ఇక అన్ని రకాలుగా ఆయన బలమైన నేత కావడంతో.. ఆయన రాక హస్తం పార్టీకి ఎంతో మేలు చేకూరుస్తుంది అని పార్టీ శ్రేణులు కూడా అనుకున్నారు. కానీ ఎంపీ ఎన్నికల్లో మాత్రం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవహారం ఒక పెద్ద తలనొప్పిని తెచ్చిపెట్టింది. ఖమ్మం పార్లమెంట్ సెగ్మెంట్ ను కాంగ్రెస్ కంచుకోటగా పిలుచుకుంటారు. అక్కడ ఇక ఎవరిని అభ్యర్థిగా నిలబెట్టిన కాంగ్రెస్ గెలుపు మాత్రం కన్ఫామ్ అనే పరిస్థితి ఉంది.

ఇక ప్రత్యర్థి పార్టీలు కూడా ఖమ్మంలో కాంగ్రెస్ ను మించి తమ గెలుపు సాధ్యమవుతుంది అనే ఆశలు కూడా లేని పరిస్థితి. ఈ క్రమంలోనే ఇలా తప్పకుండా గెలిచే సీటులో ఎవరికి ఛాన్స్ దక్కుతుంది అన్నది హాట్ టాపిక్ గా మారిపోయింది. అయితే ఇప్పటికే అన్ని స్థానాలలో అభ్యర్థుల వివరాలను ప్రకటించిన కాంగ్రెస్.. ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు అనే విషయం పై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. అయితే ఇక్కడ టికెట్ ఆశిస్తున్న వారి లిస్టులో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క భార్య, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు, ఇక పార్టీ సీనియర్ నేత విహెచ్, మంత్రి తుమ్మల కొడుకు ఉండడంతో ఎవరికి టికెట్ దక్కుతుంది అన్నది హాట్ టాపిక్ గా మారింది.

అయితే ప్రస్తుతం ఏఐసీసీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఖమ్మం సీటుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పంతం నెగ్గించుకున్నాడు అని తెలుస్తుంది. ఎందుకంటే మంత్రి పొంగులేటి తన సోదరుడు ప్రసాద్ రెడ్డికి టికెట్ ఇప్పించాలని.. ఎంతగానో ప్రయత్నించారు. ఇక ఇప్పుడు ఈ విషయంలో సక్సెస్ అయ్యారనే తెలుస్తోంది. ప్రసాద్ రెడ్డికి కాంగ్రెస్ నుంచి ఖమ్మం టికెట్ కన్ఫామ్ అయినట్లు సమాచారం. ఇక మరో పెండింగ్ సీటు అయిన కరీంనగర్ నుంచి అందరూ ఊహించినట్లుగానే వెలిచాల రాజేందర్ రావు కి కేటు కేటాయించారట. అయితే ఈ రెండు పార్లమెంట్ సెగ్మెంట్లతో పాటు హైదరాబాద్ సీట్ కూడా ఇంకా పెండింగ్ లోనే ఉంది ఇక ఇప్పటికే ఇక్కడ నిలబెట్టబోయే కాంగ్రెస్ అభ్యర్థిని కూడా ఫిక్స్ చేశారట. నేడు రేపు ఏఐసీసీ నుంచి అధికారిక ప్రకటన వెలువడబోతుంది అన్నది తెలుస్తుంది.



## కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి బయోడేటా

జననం, విద్యాభ్యాసం: పొంగులేటి ప్రసాద్ రెడ్డి 1969, నవంబర్ 28న రాఘవరెడ్డి, స్వరాజ్యం దంపతులకు ఖమ్మం జిల్లా, కల్లూరు మండలంలోని నారాయణపురంలో జన్మించారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన ఖమ్మంలోని ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ కళాశాలలో బిఏ డిగ్రీని పూర్తిచేశారు.

**వ్యక్తిగత జీవితం :** పొంగులేటి ప్రసాద్ రెడ్డి, 1996, మార్చి 6వ తేదీన ఖమ్మంజిల్లా, వేంసూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన శ్రీలక్ష్మితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్దకుమారుడు లోహిత్ రెడ్డి, చిన్న కుమారుడు లిఖిత్

**వ్యాపార జీవితం :** 1985లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామోదయ పథకంలో పేరువంచ మేజర్ పై అన్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి (ప్రస్తుతం తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి )తో కలిసి క్రాస్వాల్ నిర్మాణం చేశారు. ఆ క్రాస్వాల్ నిర్మాణం వల్ల 450 ఎకరాల భూమి సాగులోకి వచ్చింది. అలా కాంట్రాక్టర్గా మారి ప్రభుత్వం తరపున అన్న పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కలిసి అనేక నిర్మాణాలు చేశారు. అలా ఉన్నతస్థితికి ఎదుగుతూ వచ్చారు. ప్రస్తుతం రాఘవ కన్స్ట్రక్షన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ లో డైరెక్టర్ గా కొనసాగుతున్నారు.

**సామాజిక సేవలు :** తల్లిదండ్రుల పేరుతో పీఎస్ఆర్ (పొంగులేటి స్వరాజ్యం రాఘవ రెడ్డి ఛారిటబుల్ ట్రస్టు) ట్రస్టు పేరుతో అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. ఆయా గ్రామాల్లో మంచినీటి ఎద్దడి సమయంలో ఉచితంగా తాగునీరు సరఫరా చేయడం, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, చదువుకునేందుకు స్థోమత లేని విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు అందించడం, క్రీడా పోటీలు నిర్వహించి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహించడం లాంటి మొదలగు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.

**రాజకీయ ప్రస్థానం :** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి మీద అభిమానంతో అన్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి
2013 ఫిబ్రవరి 23న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాగా ఆనాటి నుంచే రాజకీయాల్లో తెరవెనుక క్రీయాశీలక పాత్ర పోషిస్తూ వస్తున్నారు. అలా అన్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని స్వాగతిస్తూ 2014లో జరిగిన 16వ లోక్సభ ఎన్నికల్లో అన్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం పార్లమెంటు సభ్యునిగా గెలుపొందడంలో అప్పటి టీఆర్ఎస్, ప్రస్తుత బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం 2018లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికలలో, 2019లో జరిగిన 17వ లోకసభ ఎన్నికలతో పాటు ఇంకా ఉమ్మడి ఖమ్మంజిల్లాలో జరిగిన సింగరేణి, ఎమ్మెల్సీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీ నాయకుల గెలుపునకు తెరవెనుక ఉండి క్రియాశీలకంగా పనిచేశారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరిక:** ఇక ప్రత్యక్ష రాజీకీయాల్లోకి వచ్చేందుకు ఆసక్తి చూపిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి 2023, జూలై 2వ తేదీన
ఖమ్మంలో జనగర్జన పేరుతో నిర్వహించిన భారీ బహిరంగ సభలో అన్న పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతూ వస్తున్నారు. 2023 నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అన్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి గెలుపునకు, ఉమ్మడి జిల్లాకు చెందిన ఇతర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రచారం నిర్వహించి వారు గెలుపొందడంలో ముఖ్యభూమిక పోషించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అమలుచేయబోయే ఆరుగ్యారంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో సఫలీకృతులయ్యారు.

కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ అధికారిక ప్రకటన కోసం వెయ్యి కనులతో ఎదురు చూస్తున్న పొంగులేటి అభిమానులు